క్లుప్తంగా

బీజేపీలో చేరిక

మునుగోడు : మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆదివారం బీఎస్పీ మండల అధ్యక్షుడు పందుల హరీశ్, మరి కొందరు బీజేపీలో చేరారు. వారికి రాజగోపాల్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రాం విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

మర్రిగూడ : మండల కేంద్రంలో బాబుజగ్జీవన్ రాం విగ్రహ ఏర్పాటుకు ఆదివారం స్థానిక నాయకులు భూమిపూజ నిర్వహించారు. పల్లె ప్రవీణ్‌కుమార్, జనార్దన్, పందిరి వినోద్‌కుమార్, వడ్డె చంద్రశేఖర్, సిద్దగోని మహేష్, నాగిళ్ల పాపయ్య, గిరి రామస్వామి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా పందిరి రమేష్



కేతేపల్లి : ఎమ్మార్పీఎస్ కేతేపల్లి మండల అధ్యక్షుడిగా ఇనుపాముల గ్రామానికి చెందిన పందిరి రమేష్ నియమితులయ్యారు. ఆదివారం కేతేపల్లిలో రమేష్‌కు రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ నియామక పత్రం అందజేశారు. .

క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లగొండ : మున్నూరు కాపులంతా ఐక్యంగా ఉండాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైద్యం వెంకటేశ్వర్లు అన్నారు. మున్నూరు కాపు సంఘం నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆదివారం సంఘం కార్యాలయంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సంఘం జిల్లా అధ్యక్షుడు వాసుదేవుల వెంకటనరసయ్య,నల్లగొండ పట్టణ అధ్యక్షుడు జవ్వాజి ఇంద్రయ్య, ప్రధాన కార్యదర్శి చింతల చంద్రశేఖర్, కోశాధికారి శ్యామల సత్తయ్య, చామల కేశవులు, శ్యాంసుందర్,ఓలీ సమీర్ కుమార్, చంద్రయ్య, రామారావు, భాస్కర్, రవికుమార్, రామలింగం, కృష్ణయ్య, సుజాత, స్వరూప, అనిల్, వేణు, నరేష్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని 11వ వార్డు అర్బన్ కాలనీలో వార్డు కౌన్సిలర్ కంకణాల లక్ష్మమ్మ ఆధ్వర్యంలో ఆదివారం నాగం హాస్పిటల్ వారు ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు శిబిరం నిర్వాహకులు తెలిపారు. శిబిరంలో నాగం హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, హాస్పిటల్ మేనేజర్ ఫకీరు మోహన్‌రెడ్డి, కంకణాల నాగిరెడ్డి, దినేష్‌గౌడ్, పగిల్ల వెంకన్న, ఆదిమల్ల వెంకన్న, లతీఫ్, యాదగిరి, దాసరి ప్రశాంత్, మల్లేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి తెలుగు తేజం జాతీయ పురస్కారం

చందూరు : పుడమి సాహితీ వేదిక వారి తెలుగు తేజం జాతీయ విశిష్ట పురస్కారానికి చందూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో ఇంగ్లిష్ టీచర్‌గా పనిచేస్తున్న కవి, రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి ఎంపికయ్యారు. పుడమి సాహితీ వేదిక 4వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం చిట్యాలలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో బుచ్చిరెడ్డి ఈ పురస్కారం అందుకున్నారు. సాహిత్య రంగంలో తాను చేసిన కృషికి గుర్తింపుగా పురస్కారం దక్కిందని బుచ్చిరెడ్డి పేర్కొన్నారు.

మిద్దె తోటలపై అవగాహన

రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మిద్దెతోట సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మిద్దె తోటల పెంపకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తుమ్మేటి రఘోత్తమ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, రాపోలు వెంకటేశ్వర్లు, హార్టికల్చర్ అధికారి అనంతరెడి, సురేష్‌గుప్తా పాల్గొన్నారు.

స్వర్ణ ప్రాశన ఔషధం పంపిణీ

రామగిరి(నల్లగొండ) : రామగిరి రామాలయంలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఆదివారం చిన్నారులకు స్వర్ణ ప్రాశన ఆయుర్వేద ఔషధం పంపిణీ చేశారు. శంషాబాద్‌లోని ఆశ్రమంలో శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి మంగళ శాసనాలతో ఈ ఔషధం తయారు చేసినట్లు వికాస తరంగిణి బాధ్యులు తెలిపారు. ఈ ఔషధం సేవించడం వల్ల చిన్నారుల్లో మాటలు, నత్తి, వాక్శుద్ధి, మూగతనం లాంటి రుగ్మతలు తొలగిపోతాయని తెలిపారు. ఈ ఔషధం పుష్యమి నక్షత్రం రోజు మాత్రమే తీసుకోవాలన్నారు. సుజాత, ఈశ్వర్‌రెడ్డి, అల్వాల లక్ష్మమ్మ, జడల సువర్ణ పాల్గొన్నారు.

ఆలయ చైర్మన్‌కు సన్మానం

నకిరేకల్ : కేతేపల్లి మండలం బండపాలెం గుట్ట మీద ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ చైర్మన్‌గా నూతనంగా నియామకమైన మీనారెడ్డి దంపతులను ఆదివారం చందుపట్ల శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేడవరపు కిషన్‌రావు, మంగినపల్లి వెంకటయ్య, కొల్లు సైదులు పాల్గొన్నారు.



మీనారెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఆలయ చైర్మన్ మేడవరపు కిషన్‌రావు

అధ్వానంగా గ్రామీణ రోడ్లు



కట్టంగూర్ మండలంలోని కల్మెర- సత్యనారాయణపురం రోడ్డు



రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కంపచెట్లు

- గుంతలమయమైన కల్మెర-సత్యనారాయణపురం రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

కట్టంగూర్ : మండలంలోని కల్మెర గ్రామపంచాయతీ పరిధి సత్యనారాయణపురం గ్రామానికి వెళ్లే మట్టిరోడ్డుపై అడుగడుగునా గుంతల ఏర్పడి ప్రమాదకరంగా మారింది. దీంతో ఈ దారిగుండా వెళ్లేందుకు ప్రజలు, రైతులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం కురుమర్తి, అక్కలాయిగూడెం గ్రామాలతోపాటు శాలిగౌరారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు పలు పనులు నిమిత్తం ఈ దారిగుండా కల్మెరకు ప్రయాణం సాగిస్తుంటారు. కల్మెర నుంచి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న సత్యనారాయణపురం గ్రామం వరకు బాటకు ఇరువైపులా కంపచెట్లు పెరగడంతోపాటు అడుగడుగునా గుంతలు ఉండడంతో వాహనదారులు రాత్రిపూట ఈ దారిగుండా వెళ్లేందుకు జంకుతున్నారు. రైతులు తాము పండించిన పత్తి, వరి పంటలను కొనుగోలు కేంద్రాలకు ట్రాక్టర్లలో తీసుకెళ్లడానికి తిప్పలు తప్పడం లేదు. పలుమార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు చొరవచూపి మట్టిరోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

బీటీ రోడ్డుగా మార్చాలి



కల్మెర గ్రామం నుంచి సత్యనారాయణపురం గ్రామం వరకు గల బాట గుంతలమయంగా మారడంతో రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. రోడ్డు పొడవునా ఇరువైపులా కంపచెట్లు పెరగడంతోపాటు అడుగడుగునా గుంతలు ఉండడంతో ఈ దారిగుండా వెళ్లేందుకు ద్విచక్ర వాహనదారులు, రైతులు జంకుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మట్టిరోడ్డును బీటీగా మార్చాలి.

– తండు సోమయ్య, కల్మెర

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



పెరిక సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ) : మొబైల్ షాపు యజమానులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ మొబైల్ షాప్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం నూతనంగా ఎన్నికై న అసోసియేషన్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు, గౌరవాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి ఎండీ.అజీం, కోశాధికారి భాస్కర్, ఉపాధ్యక్షుడు ఖలీల్ పాషా, మురళీకృష్ణగౌడ్, కరుణాకర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్యామ్‌సుందర్, వెంకట్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నల్లగొండ : పట్టణంలోని 47వ వార్డుకు చెందిన అంగన్‌వాడీ టీచర్ గుండాల రాజేశ్వరి భర్త గుండాల రాకేష్ మృతిచెందడంతో బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ రూ.10 వేలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్లు, బోయినపల్లి శ్రీనివాస్, సమీయుద్దీన్, స్థానిక వార్డు అధ్యక్షుడు మునాస్ ప్రసన్నకుమార్, సత్యనారాయణ, భరత్, భారతి ఉన్నారు.

ఒంటిపాక నగేష్‌కు..

ఇటీవల వెన్నెపూసకు శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న ఎలక్ట్రానిక్ మీడియా కెమెరామెన్ ఒంటిపాక నగేష్‌ను ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆదివారం పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. సీఎం సహాయనిధి నుంచి హాస్పిటల్ ఖర్చులకు ఆర్థికసాయం ఇప్పిస్తానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, కౌన్సిలర్లు బోయినపల్లి శ్రీనివాస్, సమీయొద్దీన్, పార్టీ పట్టణ కార్యదర్శి బోనగిరి దేవేందర్ ఉన్నారు.

పెరిక సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

పెరిక కులస్తులు ఐకమత్యంతో ఉండి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా పెరిక సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను పట్టణంలోని బీటీఎస్‌లో గల పెరిక భవన్‌లో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా పెరిక సంక్షేమ సంఘం భవన అభివృద్ధికి సీడీపీ నిధుల నుంచి రూ.20 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా మిర్యాలగూడ రోడ్డు నుంచి పెరిక భవన్ వరకు రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. పెరిక భవనంలో సెకండ్ ఫ్లోర్ వేయడానికి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ముత్తినేని శ్యాంసుందర్, కార్యదర్శి కొనకంచి వీరరాఘవులు, కోశాధికారి వలిశెట్టి పరశురాములు, ప్రచార కార్యదర్శి నెమ్మాని కాంతారావు, గౌరవ అధ్యక్షుడు కోట మల్లికార్జునరావు గౌరవ సలహాదారులు జూకూర రమేష్, నియోజకవర్గ అధ్యక్షుడు మేడిశెట్టి యాదయ్య, దాసరి మల్లేశం, సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, అంగిరేకుల నాగార్జున, సముద్రాల రాంబాబు తదితరులు ఉన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే

పట్టణ మాజీ కౌన్సిలర్ మొరిశెట్టి నాగేశ్వర్‌రావు తండ్రి పాండరయ్య మృతిచెందడంతో ఆయన మృతదేహాన్ని ఆదివారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్లు బోయనపల్లి శ్రీనివాస్, సమీయుద్దీన్, బోనగిరి దేవేందర్ తదితరులు ఉన్నారు.

పేదల అభ్యున్నతికి కృషి

నల్లగొండ రూరల్ : పేదల అభ్యున్నతికి సహాయ సహకారాలు అందిస్తానని బీఆర్‌ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు పిల్లి రామరాజుయాదవ్ అన్నారు. కనగల్ మండలంలోని దోరెపల్లి గ్రామానికి చెందిన దాసరి భిక్షం ఆదివారం అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా రూ 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు

దర్వేశిపురంలో..

దర్వేశిపురం గ్రామానికి చెందిన జినుకుంట్ల పెద్ద బుచ్చయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో బాధిత కుటుంబాన్ని తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ చంద్రం ఫౌండేషన్ చైర్మన్ తండు సైదులుగౌడ్ పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అక్కలాయిగూడెంకు చెందిన దాసరి భిక్షమయ్య మృతి చెందడంతో వారి కుటుంబాన్ని సైదులుగౌడ్ పరామర్శించి రూ .10వేలు అందజేశారు.

నకిరేకల్ : పట్టణ కేంద్రానికి చెందిన వెనమల లింగయ్యకు ఇటీవల ప్రమాదవశాత్తు కాలు విరగడంతో చికిత్స చేయించుకుని ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ ఆదివారం లింగయ్యను పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.

ద్విచక్ర వాహనం చోరీ

మునుగోడు : ఇంటి ముందు పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు.ఈ సంఘటన శనివారం రాత్రి మునుగోడు పట్టణంలో చోటు చేసుకుంది. వివరాలు.. మునుగోడు పట్టణంలో అద్దెకు ఉంటున్న హుస్సేన్‌వలి శనివారం రాత్రి 10గంటల సమయంలో ఇంటి ముందు బైక్ పార్కింగ్ చేశాడు. ఆదివారం తెల్లవారుజామున లేచి చూడగా బైక్ కనిపించలేదు. అయితే చోరీకి గురైన బైక్ తన స్నేహితుడిదని హుస్సేన్‌వలి తెలిపాడు. బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నల్లగొండ : ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నల్లగొండలోని పీఆర్‌టీయూ భవన్‌లో శనివారం జరిగిన సదస్సులో రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా మారపాక నరేందర్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామాంజి సైదులు, అధికార ప్రతినిధిగా ఎర్రోళ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పుల్లెంల ఏడుకొండ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మారపాక నరేందర్ మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన సంఘం జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ, జాతీయ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

హ్యాండీ క్యాప్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

ప్రభుత్వ హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా ఎన్నికలు ఆదివారం నల్లగొండలోని టీఎన్జీఓస్ భవన్‌లో ఎన్నికల అధికారి కాంచనపల్లి కిరణ్‌కుమార్ సమక్షంలో జరిగాయి. నూతన అధ్యక్షుడిగా బి.రాములు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా మహేష్‌బాబు, ఉపాధ్యక్షులుగా వై.రవీందర్‌రెడ్డి, యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్, జాయింట్ సెక్రటరీలుగా సాగర్‌రెడ్డి, స్వప్న, కోశాధికారిగా మహేష్, ప్రచార కార్యదర్శిగా సురేందర్ బాబు, కార్యవర్గ సభ్యులుగా అనిత, సైదులును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ అభినందించి సన్మానించారు.

చెర్కుపల్లిలో ఉత్సవ నిర్వాహక కమిటీ..

కేతేపల్లి : మండలంలోని చెర్కుపల్లి గ్రామ రామాలయం, శివాలయాల్లో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాల నిర్వాహణ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ సలహాదారులుగా శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, కేతేపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ గార్లపాటి సుధీర్‌రెడ్డి, సర్పంచ్ చినబొస్క ప్రసాద్, నేతి రామలింగం, నేతి అనిల్, నేతి సురేష్, బుచ్చిరాములు, అల్లి మల్లేష్, లగిశెట్టి సంపత్ ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా మందడి యుగేందర్, ఉపాధ్యక్షులుగా లగిశెట్టి లక్ష్మీనారాయణ, పులుసు జానయ్య, పీబీ రాములు, అల్లి యాదయ్య, తాళ్ల రాంబాబు, కార్యదర్శులుగా బండారు వేణు, కోశాధికారులుగా లగిశెట్టి సంతోష్, ఉప కోశాధికారులుగా సైదాచారి, బయ్య నాగరాజు, సీతారాంరెడ్డి ఎన్నికయ్యారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చందూరు : మండల పరిధిలోని నెర్మెట గ్రామంలో గుంటోజు సుగుణమ్మకు మంజూరైన రూ.60 వేలు, నారపాక సైదమ్మకు మంజూరైన రూ.25 వేల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను ఆదివారం తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ అవ్వారు వేణుకుమార్ అందజేశారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జేరిపోతుల ధనుంజయ్య, న్యాయవాది బొమ్మరగోని కిరణ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నారపాక ఆంజనేయులు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నారపాక శంకర్, ఈరటి దేవరాజు, బోయపల్లి వేణు పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి(నల్లగొండ) : కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కమిటీ సభ్యులు ఇందూరు సాగర్, సునీత పిలుపునిచ్చారు. మహాసభల పోస్టర్‌ను ఆదివారం తిప్పర్తి కేజీబీవీలో వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 11న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర ప్రథమ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని కేజీబీవీల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది అందరూ పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఉమ, జానకమ్మ, లలిత, రాజమ్మ, సునీత, రాధ, స్వప్న, నీలమ్మ పాల్గొన్నారు.

పాదయాత్ర పోస్టర్..

కట్టంగూర్ : మండల పరిధిలోని 65వ జాతీయ రహదారిపై ఉన్న పామనగుండ్ల గ్రామం నుంచి నల్లగొండ అద్దంకి బైపాస్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మించాలని కోరుతూ పిట్టంపల్లి నుంచి కలెక్టరేట్ వరకు సోమవారం చేపట్టే పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పిట్టంపల్లి గ్రామంలో సీపీఎం నాయకులతో కలిసి పాదయాత్ర పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రోడ్డు పొడువునా గుంతలు ఏర్పడి నిత్యం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారన్నారు. పాదయాత్రకు పార్టీలకు అతీతంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, పార్టీ నాయకులు చిలుకూరి నర్సింహ, పెంజర్ల కృష్ణ, జాల ఆంజనేయులు, పెంజర్ల దేవేందర్, ప్రవీణ్, మాద నర్సింహ ఉన్నారు.

విరాళం అందజేత

శాలిగౌరారం : మండల కేంద్రంలోని శివాలయంలో భక్తుల కోసం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ సొంతంగా రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా బోరు మోటారు పనులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ బట్ట హరితవీరబాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌శేఖర్‌బాబు, ఉప సర్పంచ్ గోదల సురేష్‌రెడ్డి, కట్ట వెంకట్‌రెడ్డి, గుండ సోమకోటి, చీర బోయిన శ్రీనివాసులు, సురేష్, శ్రీను ఉన్నారు.

జాలోనిగూడెంలో..

మండలంలోని జాలోనిగూడెంలో బోరుకు మోటారు లేకపోవడంతో నీటి సమస్యను పరిష్కరించేందుకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి రూ.50వేలను విరాళంగా ఇచ్చారు. అనతరం బోరు మోటారును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి నూక కిరణ్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, ఎంపీటీసీ జోగు సైదమ్మ, బంటు వీరప్ప, వడ్లకొండ్ల పరమేష్, నరేష్, కృష్ణమూర్తి ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యం



నకిరేకల్ : పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : బీఆర్ఎస్‌తోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడం సాధ్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్‌లో విశ్వబ్రాహ్మణ సేవాదళ్ ప్రతినిధి కొత్తోజు నరేంద్రచారి ఆధ్వర్యంలో 80 మంది ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. రూ.10 లక్షల నిధులతో స్వర్ణకార సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేశామని తెలిపారు. పార్టీలో చేరినవారిలో సంకోజు నర్సయ్య, నారాయణ, సంకోజు రామకోటి, ఓంకారం, హరిబాబు, సతీష్, పవన్, తరుణోజు విష్ణువర్ధనాచారి తదితరులు ఉన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

నార్కట్‌పల్లి : నకిరేకల్ నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం మండలంలోని శాపల్లి గ్రామంలో గల కమలాద్రి లక్ష్మీనర్సింహస్వామి కల్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో మండప నిర్మాణానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు కారంపూడి లక్ష్మీనర్సింహస్వామి, రాకేష్‌చార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్నాటి ఉపేందర్, దోసపాటి విష్ణు, దోసపాటి ప్రసాద్, శ్రీను తదితరులున్నారు.

కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

కేతేపల్లి : సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని, అందుకే వివిధ పార్టీల వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని తుంగతుర్తి గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 100 మంది నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో నకిరేకల్ క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలుచేస్తున్నారని తెలిపారు. వాటిని కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో తుంగతుర్తి పీఏసీఎస్ డైరెక్టర్ అలుగుబెల్లి సంజీవరెడ్డి, నాయకులు లకపాక వెంకన్న, మందడి సత్యనారాయణరెడ్డి, ఎరువుల వెంకన్న, సత్యం, గోపిరెడ్డి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం వెంకట్‌రెడ్డి, చిమట వెంకన్న, నాయకులు చల్ల కృష్ణారెడ్డి, కొండ సైదులు, కె.సైదిరెడ్డి, దాసరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలచేయాలి



నల్లగొండలో రాస్తారోకో చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

నల్లగొండ రూరల్ : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తు ఆదివారం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో అర్జాలబావి వద్ద ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్‌గౌడ్ మాట్లాడుతూ రెండేళ్ల నుంచి రూ.35 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యాసంస్థలు విద్యార్థులను సర్టిఫికెట్ల కోసం, ఫీజుల కోసం ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. అన్ని కోర్సుల ఫీజు విడుదల చేయాలని, కాలేజీ విద్యార్థులకు ఏడాదికి రూ.20 వేల స్కాలర్ షిప్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ జనాభా దామాషా ప్రకారం బీసీ డిగ్రీ, పీజీ గురుకుల కాలేజీలు మంజూరు చేయాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్‌లు పెంచాలని కోరారు. అనంతరం పోలీస్‌లు అక్కడికి చేరుకుని రాస్తారోకో విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, రామన్న, స్వామి, రఘువీర్, గణేశ్, సాయి, సంతోష్, మల్లికార్జున్, రమేష్, వినయ్, శ్రీకాంత్, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహానికి చేయూత



టీవీ అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నార్కట్‌పల్లి : మండలంలోని బ్రహ్మణ వెల్లెంల గ్రామంలో గల బాలికల వసతి గృహంలో కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో విద్యార్థులకు రూ.80 వేల విలువ గల 40 ఇనుప పెట్టెలు, హాస్టల్‌కు ఎల్ఈడీ టీవీని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో బాలికల వసతి గృహానికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధర్మయ్య, బొడిగ నర్సింహ, ఉప సర్పంచ్ వెల్లంల గోపాల్, యాదయ్య, రఘుపతి, వార్డెన్ పెరుమళ్ల సామ్య, నాయకులు సత్తయ్య, వెంకన్న, స్వామి, అశోక్, శ్రీనివాస్, లింగయ్య, లక్ష్మణ్, గణేశ్, నర్సింహాచారి, లక్ష్మయ్య, విజయ్, రాములు ఉన్నారు.

కనులపండువగా దీపోత్సవం

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నల్లగొండ పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తులు దీపోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా దీపాలతో అలంకరించి పాశురా విన్నపం నిర్వహించారు. అదేవిధంగా నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ నల్లగొండ, నకిరేకల్



నల్లగొండ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో భజనలు చేస్తున్న భక్తులు



నకిరేకల్ : చందుపట్లలో దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు



నల్లగొండ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ..

విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ అందజేత



స్పోర్ట్స్ కిట్ అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

శాలిగౌరారం : విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని లయన్స్ క్లబ్ జిల్లా ఫాస్ట్ గవర్నర్ యానాల మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మాదారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్‌లను ఆదివారం ఆయన అందజేసి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, కృషితో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జేరిపోతుల మంజుల చంద్రమౌళి, జోనల్ చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి, శాలిగౌరారం అధ్యక్ష, కార్యదర్శులు బుడిగ శ్రీనివాసులు, దునుక వెంకన్న, వెంకటాచారి, గుండ్ల రాంమూర్తి, ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

మర్రిగూడ : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరుగు రమేష్‌రెడ్డి అన్నారు. యూత్ జోడో –బూత్ జోడో కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిరిపంగి శ్రీనివాస్, సిద్ధపురం జంగయ్య, పంతంగి సుధాకర్, దేవేందర్, జీవన్, సాయికుమార్, వినోద్, వెంకట్, రాము తదితరులు పాల్గొన్నారు.